
# ది గేమ్

వేమకోటి సీతారామశాస్త్రి



ఆ సాయంకాలం పాత వెండి చెంబు వెలుగులా వుంది. ఆ మేడలోని మందిరంలో వెలుగు సీలీసీసాలో నింపబడిన ఖరీదయిన సోల వుంది. ఆ మందిరంలోకి ముకుళిత హస్తాలతో అడుగిడుతున్న భక్తులు తళతళ మెరిసి పోతున్న తారల్లా వున్నారు. ఖరీదైన కార్లతోను, రిక్షాలతోనూ ఆ రాస్తా రద్దీగానే వుంది.

మందిరానికి యెదురుగా కోటిగాడు కూర్చున్నాడు తలకు చుట్టుకున్న గళ్ళగుడ్డ తీసాడు, నేలమీద పరిచాడు. మాసిన గళ్ళ చొక్కాలో నుండి మూడు ముక్కలు తీసాడు. వాటిని కళ్ళకద్దుకున్నాడు ఒకసారి పేకముక్కలు నేలమీద పరచిన తలగుడ్డ మీద వేసాడు. అటూ యిటూ మార్చాడు. తన హస్తలాఘవాన్ని పరిశీలించాడు. రెండుసార్లు చెయ్యి ఝాడించాడు. చేతివేళ్ళ మెటికలు విరుచుకున్నాడు చుట్టూ చూసాడు. యింకా యెవ్వరూ చేరలేదు ప్రక్క సందీలో నుండి పెద్ద వత్తి కిరసనాయిలు దీపం తీసాడు. పేక ముక్కల్ని ముద్దు పెట్టుకున్నాడు.

దీపం వెలిగించాడు. ఆ దీపం గ్రాయి దెయ్యంలా భగభగ వెలగటం ప్రారంభించింది. వాడి కడుపులో ఆకలి కూడా అలాగే మండుతోంది.

*      *      *

మందిరంలో పెద్ద ముద్ద కర్పూరం ముక్క దివ్యమైన సువాసనలు వెదజల్లుతూ వెలుగుతోంది, స్వామీజీ యెదుట. స్వామీజీ నిలువెత్తు చిత్రం అందమైన ఫ్రేములో బిగించబడి మేకులు మీద గోడకు అమర్చబడ్డాది—అభయ హస్తంతో అవర అవతార మూర్తి వేషంలా వుందా చిత్రం.

దానికి దగ్గరలోనే స్వామీజీ ముఖ్య భక్తులు, మేడ యజమాని ఆనందమూర్తి గారు కూర్చున్నారు. అర్ధ నిమీలిత నేత్రాలతో దగ్గరగా వెలుగుతున్న నేతి దీపాలు ఆయన కట్టుకున్న ఖరీదైన సిల్కు కాషాయ వస్త్రాల్ని మిలమిలా మెరిపిస్తున్నాయి.

వాటికి చుట్టూ దినిమిది గజాల దూరంలో పళ్ళేలలో పూలూ, పళ్ళూ ప్రసాదాలూ, అన్నీ అమర్చబడి వున్నాయి. వాటికి రెండు గజాలు యెడంగా భక్తులందరూ ఆసీనులై వున్నారు. చిరునవ్వులతోనూ, కనుబొమల యెగరేస్తూ పలకరిస్తూ ప్రవేశిస్తున్న భక్తులందర్నీ మందిరంలో నెమ్మదిగ సర్దుతున్నారు దయానందగారు. ఆయన ఆనంతమూర్తి గారి స్నేహితులు, సన్నిహితులు. కొన్ని సంవత్సరాలు క్రితం వారెవరో, ఆ పట్టణంలో చిరకాలంగా కాపురం చేస్తున్న వారికి తెలియదు. స్వామీజీ గారి కరుణా కృపావశేషాలు వల్లనే ఈనాడు వున్నత స్థితికి చేరుకున్నారు దయానందగారికి ఆ వూళ్ళో చాలా వ్యాపారాలున్నాయి అన్నింటిలోనూ ఆనందమూర్తి గారికి షేర్లు వున్నాయి. వాళ్ళిగ్గరికీ మంచి పలుకుబడే కాకుండా ధర్మాత్ములనే పేరు కూడా వుంది. వెలుగుతున్న అగరొత్తుల పరిమళాలు, అక్కడ కూర్చున్న భక్తుల గుండెల్లో ప్రవేశిస్తున్న ఆనందమైన కోరికల్లా వ్యాపిస్తున్నాయి, ఆ మందిరంలో. అప్పుడా మందిరం కలర్ తెలుగు సినిమాలో స్వప్న దృశ్యం చిత్రీకరించడానికి స్టూడియోలో వేసిన సెట్టులా వుంది.

ఆనందమూర్తి గారు కళ్ళు తెరిచారు. చుట్టూవున్న భక్త పరమాణువులను చూచి చిరునవ్వొకటి జల్లేసారు. అది నేరుగా వచ్చి దయానంద గారి హస్త కమలాల్లో ఇరుక్కుంది. దాన్ని కళ్ళకద్దుకొని "స్వామీజీ గారికి జై" అన్నారు ఆవేశంగా.

వెంటనే ఆడా మగా భక్తులందరూ 'జై' అంటూ ముక్తకంఠంతో మందిరాన్ని మార్మోగించారు. ఆనందమూర్తి గారు చేతులెత్తారు, ఆశీర్వదిస్తున్నట్టుగా. వెంటనే ప్రభూజీగారి మీద భజన ప్రారంభమయింది. భక్తులందరూ తన్మయత్వంతో లీనమైపోయారు.

*      *      *

భజన రోడ్డుమీదికి వినిపిస్తూ కోటిగాడు చెవుల్లో గుసగుసలాడ్డం మొదలు పెట్టింది వాడు గూడా దండం పెట్టాడు. వాడి భక్తిని చూసి పేకముక్కలు నవ్వాలనుకున్నాయి కాని ఆ వస్తున్న వాళ్ళని చూసి మానేశాయి.

"యేటి యింకా గిరాకీతగల్లేదాగురూ"

అన్నారు ముక్తకంఠంతో రామిగాడు, గోపీగాడు ముంగాళ్ళ మీద కూర్చుని సగం కాల్చేసిన బీడీ ముక్కల్ని తిరిగి దీపం వద్ద వెలిగించుకుంటూ.

"యెక్కడ సచ్చేర్రా యింతసేపూ? యెదవల్లారా." మెల్లిగానే అడిగాడు — విసుగ్గా ముక్కలు మార్చుకుంటూ.

"లేదు గురూ. ఈరోజు కొత్త పిక్చరు కదా, అక్కడ వేట కెళ్లాం. యేటి నాబం నెకపోయింది గురూ" అన్నాడు గోపీ విచారంగా.

వాళ్ళిద్దరూ జేబుదొంగలే.

"సరే యేదో యెద్చారు." అన్నాడు విసుగ్గా జేబులో నాలుగు రూపాయల చిల్లర వాళ్ళకు యిచ్చి, మరోకసారి వేళ్ళు విరుచుకున్నాడు. మూడు ముక్కలాట ప్రారంభమయింది.

* * *

మందిరంలో భజన ఆగిపోయింది, అకస్మాత్తుగా.

"అదిగో కుంకుమ రాలుతోంది." అన్నారు భక్తులు, తన్మయత్వంలో.

"అదిగో పాలచుక్కలు అమృత బిందువుల్లా" అన్నారు మరికొందరు భక్తులు. ఆ బృందంలో కలకలం ప్రారంభమైంది. భక్తి పారవశ్యం ప్రవహించింది.

## సంకేతాలు....!

బ్రతుకులోని
అలతను
అశాంతిని
తెలుపుతున్నాయి—
నిట్టూర్పుల
పెనుగాడ్పులు!
అంతరంగంలోని
వ్యధనంతా
మోసుకుని
భారంగా
కదిలి వస్తున్నాయి!
కన్నీటి కెరటాలు!

— డి. సి. కేశవరావు.

# ది గేమ్

పద్మాసనం వదిలి ఆనందమూర్తి గారు లేచారు. గొంతు సవరించుకున్నారు. "భక్తులారా!...చూశారు కదా!! కలియుగ ప్రత్యక్ష దైవం స్వామీజీ గారి దివ్య మహిమలు!!! ఆయన మహిమలు కీర్తించటానికి మనకీ జన్మ చాలదు. ఇహలోకంలో పుణ్యం సంపాదించుకోవాలి. మనం చేసినదే మనకు దక్కుతుంది. పరమాత్మ స్వరూపం ఆయనలో యిమిడి వుంది. భక్తులందరి కోరికలు ఆయన తీరుస్తాడు. మనం తెలుసుకోవడంలోనే వుంది. మన పాలిట కల్పవృక్షం. ఆ మహనీయ మూర్తిని మనం కీర్తిద్దాం" అంటూ కూర్చున్నాడు యధాస్థానంలో.

అప్పటికే భక్తులందరూ కోరికల వలయాల్లో చిక్కుకునే వచ్చారు. కళ్ళు మూసుకునే ఆ వలయాల నుండి బయటకు రాలేని చేపల్లా, వూపిరాడక గిలగిలా కొట్టుకుంటున్నారు. ఆనందమూర్తి గారు చిరునవ్వుతో దయానంద వేపు చూసారు. మళ్ళీ భజన ప్రారంభమయింది.

* * *


ఆట కాంచెం రక్తి కట్టడం ప్రారంభమయింది. 'కాయ్ రాజా కాయ్, రూపాయికి రూపాయి, రూపాయికి రాణి... అదృష్టం వీదే కాయ్! రాజా కాయ్!' కోటిగాడు గొంతు హుషారుగా పలుకుతోంది. అంత హుషారుగానూ, వాడి చేతుల్లో ముక్కలు మారుతున్నాయి. రామిగాడు, గోపీగాడు ముక్కల మీద ఆడుతున్నారు, గెలుస్తున్నారు. కోటిగాడు జేబులోంచి డబ్బులు తీసి పంచుతున్నాడు. భక్తుల్ని మోసుకొచ్చిన రిక్షా వాళ్ళు, మరి కొద్ది మంది జనం మూగారు. గెలుస్తున్న వాళ్ళిద్దరి మీదా అసూయ లాంటిదేదో ప్రారంభమయింది. వాళ్ళందరికీ అప్రయత్నంగా వాళ్ళ చేతులు జేబుల్లో డబ్బులు మీదకు వెళ్ళాయి.

వాళ్ళ ఆశను గమనించిన కోటిగాడి చేతుల్లో మూడు ముక్కలు నవ్వుకున్నాయి. అందులో ఒకటి రాణి, రెండు పాళ్ళు ముక్కలు. రాణి ఒంటరిగా వుంటే దానికి విలువలేదు. అలాగే రెండు పాళ్ళు ముక్కలు వేరుగా వుంటే వాటికీ విలువలేదు. రాణి విలువ వాటివల్లే తెలిసేది.

అంత వరకూ డబ్బులు జేబులో నుండి తీస్తున్న కోటిగాడు డబ్బులు జేబులో పెట్టడం ప్రారంభించాడు. వాడి జేబు నిండిపోయింది.

ఓడిపోయిన వారు తిరిగి గెలుచుకోవాలని కసిగా తిరిగి ఆడటం ప్రారంభించారు. ఆట తారస్థాయికి చేరుకొంది. వాళ్ళలోని దురాశలా ఆ దీపం వెలుగు జిమ్ముతోంది.

(44వ పేజీ చూడండి)









అలనాడు విష్ణుశర్మ చెప్పిన 'మిత్రప్రాప్తి, మిత్రభేదము, కాకోలూకీయము, లబ్ధప్రణాశం, అపరీక్షితకారిత్వం' అను 5 హితోపదేశ కథలను శ్రీ పాలంకి వెంకటరామచంద్రమూర్తి పిల్లలకీ, పెద్దలకీ ఉపయోగపడే రీతిగా మృదుమధుర శైలిలో రాయగా 'చంద్ర' వేసిన 100 బొమ్మలతో చందమామ సైజులో..

ఎమెస్కో బొమ్మల పంచతంత్రం

విజయదశమికి విడుదల

వెల: 10 రూపాయలే!

దీపావళి (20-10-79) లోపు ఏ పుస్తకాల షాపులో కొన్నా రూ. 9 లకే లభిస్తుంది. పోస్టులో కావాలంటే రూ 5 లు M.O చేయండి. పుస్తకం విడుదల కాగానే — తక్కిన రూ. 4 లకు వి.పి పెట్టి పంపిస్తాము!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003


## ది గేమ్

(18 వ పేజీ తరువాయి)

తారస్థాయి చేరుకున్న భజన ముగిసింది. యింకా ప్రసాదాలు పంచటమే తగ్గాయి కార్యక్రమం. దయానందగారు గొంతు సవరించుకున్నారు. నమస్కరించారు.

'భక్తులారా! ముఖ్య శిష్యులు శ్రీ ఆనంద మూర్తిగారు ఇందాకా సెలవిచ్చినదివిన్నారు. మన జీవితమంతా ఆ మూర్తి సేవకే అంకితమైపోవాలి ఆయన మనల్ని కన్నబిడ్డల్లా కాపాడి కోర్కెలు తీరుస్తారు. మనలో చాలా మంది ధనవంతులు, దిగువ, మధ్య తరగతి కుటుంబాల వారం వున్నాం.

మనం సంపాదించు కొన్న దాంట్లో కొంత ప్రభాజీ గారికి సమర్పిద్దాం ఆయన సేవలకు వినియోగిద్దాం. అది భక్తులుగా మనం చేయవలసిన కనీస కర్తవ్యం. నేను జీవితంలో యెప్పుడూ మరిచిపోను. నేనివాడు యిలా వున్నానంటే అంతా వారి కృపే. నా వంతుగా యిదో ఉడతా భక్తిగా ఈ ఐదువందలు సమర్పిస్తున్నాను, అంటూ కొంచెం దూరంలో సీలు వేయబడిన బ్రిటానియా బిస్కట్ల డబ్బా మూతకు గల అరంగుళాల కన్నంలో వేసారు. భక్తులు అందరూ ఆయన వెనకాలే క్యూలో నిలబడి వారి వారి తాహతుకు మించి వేసారు, కోటి కోర్కెల గుండెలతో. ఆ తరువాత ప్రసాదాలు పంచబడ్డాయి.

* * *

మూడు ముక్కలాట ఆగిపోయింది. చుట్టూ మూగిన జనం చెల్లాచెదరై పోయారు ఆ వచ్చిన రెండు ఎర్ర టోపీలను చూసి రామిగాడు, గోపీగాడు చల్లగా జారుకున్నారు. గాభరాలో ఎవరు తన్నేశారో దీపం క్రిందపడి నేలమీద కిర్సనాయిలు వొలికిపోయి భగభగ మండటం ప్రారంభించింది. వాటి నుండి కోటిగాడు తప్పించుకోలేకపోయాడు. నిండిపోయినవాడి జేబులోవి నోట్లు చిల్లరాఖాళీఅయిపోయాయి. వాడ్ని, తలగుడ్డనీ, మూడు ముక్కల్నీ అంతటితో వదలక పోలీసు స్టేషనుకు తరలించాలనుకున్నాయి. ఆ టోపీలు వెడుతూ, వెడుతూ బయట నుండే ఆ మందిరానికొక దండం పెట్టి మరీకదిలాయి.

# ఆంధ్రపత్రిక

దినపత్రిక చదవండి !

- సాహిత్య సేవకు
- సాహిత్య స్థాయికి
- తాజా వార్తలకు
- కొత్త శీర్షికలకు

చదవండి!



దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి

డా॥ దేవర, షాప్ 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17




## స్వీయ రక్షణ

ఆటోమేటిక్ 50 గుండ్ల పిస్టల్

(లైసెన్సు అవసరము లేనిది)

బెస్టు మోడల్ మార్షల్ జర్ 555 ఎగుమతి నాణ్యము గలది. ఈ తుపాకి ప్రత్యేకముగా 50 గుండ్లు పేల్చుటకు దృఢమైన లోహముతో తయారు చేయబడినది. ఇది అన్ని అపాయములనుండి మిమ్ములను రక్షించును.



దీని నుంచి పెద్ద వెలుగు మరియు భయంకరమైన ధ్వని వెలువడును. ఉత్సవ ప్రదర్శనలకు మరియు నాటకములకు ఉపయోగకరము పిండుము. ధర రు. 65 - లెదర్ కేసు మరియు 200 గుండ్లు ఉచితము. అదనపు గుండ్లు 100 కు రు. 5 -

పోస్టేజి రు. 3-50 అదనముగా పంపవలెను.

**N. Marsell Zarro India,**

BaraBazar, ALIGARH-


# ది గేమ్

ఆ నాలుగు కాళ్ళూ, నిరసించిన రెండు కాళ్ళతో.

* * *

అర్ధరాత్రయింది. మందిరం మేడమీద ఎయిర్ కండిషన్ గదిలో రెండు గ్లాసుల నిండా స్కాచ్ విస్కీ, దాంట్లో చల్లగా కరిగిపోతున్న ఐస్ ముక్కలూ, ఆనందమూర్తి, దయానందను చూచి నవ్వుతున్నాయి.

అప్పుడు వాళ్ళేం చేస్తున్నారంటే ??

బ్రిటానియా బిస్కట్ల డబ్బాకు సీలు విప్పేశారు. మూత పూడదీసి డబ్బాను టేబిలు మీద బోర్లేశారు. అందులో చిన్న చిన్న బంగారు వస్తువులు, వంద, యాభై, ఇరవై, పది, ఐదు రూపాయల నోట్లు యివన్నీ చిన్న గుట్టగా పోగుపడ్డాయి. ఇద్దరి కళ్ళూ ప్రతి సారి లాగానే మెరిసాయి. వాటిని చూసి, దయానందగారు ఐదువందల పెట్టుబడీ, ఆనందమూర్తిగారి మందిరం ఖర్చు, కేజీ ముద్ద కర్పూరం ఖర్చూ మొదలైన చిల్లర ఖర్చులు తీసి మిగిలిన డబ్బు ప్రతి వారంలా పంచుకున్నారు చేతులు కలిపి ఒకసారి నవ్వుకున్నారు. చుట్టూ చూసి అంతవరకూ మూగ సాక్షుల్లా మిగిలి పోయిన విస్కీ గ్లాసుల్ని తాకించి 'చీర్సు' చెప్పుకుని గటగటా తాగేశారు, వాళ్ళు ఆడుతున్న గేముకు అలసిపోయి.


పైవారమే !

## దసరా సంచిక

ఎక్కువ పేజీలు

వెల 85 పైసలు


అదే రాత్రి కొట్లో వున్న కోటిగాడికి నిద్ర పట్టలేదు. బగాట అనవి పేరు కొని కొట్లో పెట్టిన రెండు నిరటాపీలు, మూడు ముక్కలాట సరదాగా ప్రాక్టీసు చేస్తున్నాయి. యెంత ప్రయత్నం పడినా వాళ్ళకి ఆ గేము రావడం లేదు. ఆ గేమును చూస్తూ అలసి పోయిన కోటిగాడు విషాదంగా నవ్వుకొని నిద్రలోకి జారుకోవటానికి ప్రయత్నించాడు, స్వామీజీ వారు జ్ఞాపకం రాగా.

